సాక్షి
ప్రకాశం
మంగళవారం । 30 । ఏప్రిల్ । 2024



ఫ్యాన్‌కు ఓటేస్తేనే మళ్లీ పథకాలు
మళ్లీ ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు.
- 8లో..



ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్ సీపీ వైపే
ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఒంగోలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
- 8లో..

గరిష్టం/కనిష్టం
42/28

వాతావరణం
ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వేడిగాలులు వీస్తాయి.



ఇక ఓటు వేట..

సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణల పర్వం పూర్తయింది. బరిలో అభ్యర్థుల లెక్కతేలింది. ప్రత్యర్థులెవరో ఖరారైంది. ప్రధాన పార్టీ అభ్యర్థులు ఓట్ల వేటలో పడ్డారు. ప్రచారం పతాకస్థాయికి చేరనుంది. వ్యూహ, ప్రతి వ్యూహాలతో దూకుడు పెంచనున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు సంబంధించి 165 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇక అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతోంది. పార్టీ కేడర్‌లో సమరోత్సాహాన్ని నింపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం జిల్లాకు వస్తున్నారు.

- నామినేషన్ల ఘట్టం పరిసమాప్తం
- ఎన్నికల బరిలో 165 మంది
- పార్లమెంట్‌కు 25 మంది, ఎనిమిది అసెంబ్లీలకు 140 మంది
- ఒంగోలు పార్లమెంట్‌కు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డి
- టీడీపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి
- ప్రచార పర్వంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ

వైఎస్సార్ సీపీ అభ్యర్థులు


చెవిరెడ్డి భాస్కరరెడ్డి


బాలినేని శ్రీనివాసరెడ్డి


ఆదిమూలపు సురేష్


మేరుగు నాగార్జున


అన్నా వెంకట రాంబాబు


కుందురు నాగార్జునరెడ్డి


బూచేపల్లి శివప్రసాదరెడ్డి


తాటిపర్తి చంద్రశేఖర్


దద్దాల నారాయణ

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: సార్వత్రిక ఎన్నికలు–2024కు నామినేషన్ల ఘట్టం పరిసమాప్తం అయింది. ఈ నెల 19వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 25 వరకూ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 26న పరిశీలన, 29 వరకూ ఉపసంహరణలు జరిగాయి. సోమవారం నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కావటంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఒంగోలు పార్లమెంటుతో పాటు జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 165 మంది అభ్యర్థులు రంగంలో మిగిలారు. పార్లమెంటుకు 25 మంది, అసెంబ్లీలకు 140 మంది పోటీలో ఉన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఒంగోలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఏఎస్.దినేష్ కుమార్ పార్లమెంట్ బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయించారు. ఒంగోలు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల పరిశీలన తరువాత ఎంత మంది అభ్యర్థులు ఉన్నారో అంత మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఏ ఒక్కరూ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు.

పార్లమెంట్ బరిలో 25 మంది:
ఒంగోలు పార్లమెంట్ బరిలో 25 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అధికార వైఎస్సార్ సీపీ నుంచి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కాంగ్రెస్ నుంచి ఈదా సుధాకర్‌రెడ్డి, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ధరణికోట లక్ష్మీనారాయణ, తెలుగుదేశం నుంచి మాగుంట శ్రీనివాసులరెడ్డి, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఉరుసు వీణ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొమ్ము యోహాను, జాతీయ జనసేన పార్టీ నుంచి కె.పవన్‌కళ్యాణ్, సమాజ్‌వాది పార్టీ నుంచి పాశం వెంకటేశ్వర్లు యాదవ్, పిరమిడ్ పార్టీ నుంచి సూర్యతేజ కోట బరిలో ఉన్నారు. అదే విధంగా స్వతంత్ర్య అభ్యర్థులుగా ఆకుమళ్ల మల్లికార్జునరెడ్డి, కరటపు రాజు, కోట వంశీకృష్ణ, జగదీష్ రాయపాటి, దేవిరెడ్డి బాలాంజనేయులు, పాదిలి రాంబాబు, బుచి ఏడుకొండలు, బొడ్డు క్రాంతికుమార్, బొంత రంగారెడ్డి, యు మధుబాబు, మోహన్‌గౌడ్ జేవీ, యర్రా దశరథ రామయ్య, వీసపోగు గురవబాబు, సింగమనేని శ్రీకాంత్, శేషుబాబు, గుద్దంటి, హరిప్రసాద్ తుపాకుల ఎన్నికల పోటీలో ఉన్నారు.

అసెంబ్లీలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు..
ఒంగోలు అసెంబ్లీ నుంచి వైఎస్సార్ సీపీ తరుపున మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి బరిలో నిలిచారు. బాలినేనికి ప్రత్యర్థిగా టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పోటీలో ఉన్నారు. సంతనూతలపాడు వైఎస్సార్ సీపీ తరఫున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున బరిలో నిలవగా..ఆయనకు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పోటీలో ఉన్నారు. కొండపి నుంచి వైఎస్సార్ సీపీ తరుపున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బరిలో నిలవగా..టీడీపీ నుంచి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి పోటీలో ఉన్నారు. దర్శి వైఎస్సార్ సీపీ తరుపున మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి బరిలో నిలవగా..ఆయనకు ప్రత్యర్థిగా గొట్టిపాటి లక్ష్మి పోటీలో ఉన్నారు. మార్కాపురం నుంచి వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యే అన్నా రాంబాబు బరిలో నిలవగా..ఆయనకు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పోటీలో ఉన్నారు. కనిగిరి వైఎస్సార్ సీపీ తరఫున జెడ్పీటీసీ దద్దాల నారాయణ బరిలో నిలవగా..టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి పోటీలో ఉన్నారు. గిద్దలూరు నుంచి వైఎస్సార్ సీపీ తరుపున ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి బరిలో నిలవగా..టీడీపీ నుంచి ముత్తుముల అశోక్‌రెడ్డి పోటీలో ఉన్నారు. యర్రగొండపాలెంలో తాటిపర్తి చంద్రశేఖర్ బరిలో నిలవగా..టీడీపీ నుంచి గుడూరి ఎరిక్షన్‌బాబు పోటీలో ఉన్నారు. మార్కాపురంలో ఇండిపెండెంట్ అభ్యర్థి పఠాన్ సుభానికి గాజుగ్లాస్ గుర్తు కేటాయించారు.

అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు	
నియోజకవర్గం	అభ్యర్థుల సంఖ్య
ఒంగోలు	26
కొండపి	15
మార్కాపురం	27
గిద్దలూరు	21
దర్శి	11
కనిగిరి	12
యర్రగొండపాలెం	14
సంతనూతలపాడు	14

ప్రచార పర్వంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ
ఎన్నికల ప్రచార పర్వంలో అధికార వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. ప్రతిపక్ష పార్టీల కంటే అభ్యర్థుల ప్రకటన ముందే జరిగింది. ఇంటింటి ప్రచారం చేపట్టి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు చేసిన మేలు తెలియజేస్తూ ప్రచార పర్వాన్ని వేగవంతం చేశారు. ముఖ్యమంత్రి చేపట్టిన సిద్ధం బస్సు యాత్రను మార్కాపురం నియోజకవర్గం పొదిలి సమీపంలో దిగ్విజయంగా నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ దిగ్విజయం కావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఒంగోలులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రచారంలో దూకుపోతున్నారు. మంత్రులు కొండపి నుంచి ఆదిమూలపు సురేష్, సంతనూతలపాడు నుంచి మేరుగు నాగార్జున అన్ని మండలాలను చుట్టేస్తూ ప్రత్యర్థి పార్టీల కంటే ముందుకెళుతున్నారు. మార్కాపురం నుంచి ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గిద్దలూరు నుంచి కుందురు నాగార్జునరెడ్డి, దర్శి నుంచి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్, కనిగిరి నుంచి దద్దాల నారాయణ యాదవ్ నాయకులందరినీ కలుపుకునిపోతూ తమదైన శైలిలో ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం టంగుటూరులో రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహించనున్నారు.

నేడు సీఎం జగన్ రాక

- టంగుటూరులో ఉదయం 10.45 గంటలకు రోడ్ షో. 11 గంటలకు బహిరంగ సభ



సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు మండల కేంద్రానికి రానున్నారు. సిద్ధం సభలు నభూతో నభవిష్యత్ అన్న చందంగా విజయవంతం అయ్యాయి. ఆ తరువాత ''మేమంతా సిద్ధం'' సభలు కూడా రాష్ట్ర చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క నేతకుగానీ రానంతగా అశేష జనవాహిని తరలిరాగా, సభలు దిగ్విజయమయ్యాయి. సార్వత్రిక ఎన్నికలు–2024 ను పురస్కరించుకొని మలివిడత ప్రచారంలో భాగంగా రాష్ట్రం మొత్తం రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీఎం జగన్ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం టంగుటూరు రానున్నారు. ఉదయం 9.40 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆయన నివాసం నుంచి రోడ్డు మార్గం ద్వారా హెలిప్యాడ్‌కు బయలుదేరుతారు. 9.55 గంటలకు హెలికాప్టర్ ద్వారా టంగుటూరుకు పయనమవుతారు. ఉదయం 10.35 గంటలకు టంగుటూరులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10.45 గంటలకు హెలిప్యాడ్ నుంచి 10.55 గంటలకు రోడ్ షో చేసుకుంటూ టంగుటూరులోని పబ్లిక్ మీటింగ్ నిర్వహించే ప్రాంగణానికి చేరుకుంటారు. అనంతరం 11 గంటలకు కొండపి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఇక్కడ నుంచి మధ్యాహ్నం 12.10 గంటలకు టంగుటూరు నుంచి హెలికాప్టర్‌లో వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరుకు బయలుదేరి వెళతారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మంత్రి ఆదిమూలం సురేష్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం సభను విజయవంతం చేసి, ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుబీ సాధించేలా పార్టీ శ్రేణులు పాటు పడాలని వారు విజ్ఞప్తి చేశారు.

భారీ పోలీస్ బందోబస్తు:
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టంగుటూరులో నిర్వహించనున్న రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ కోసం ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం టంగుటూరులో సీఎం వైఎస్ జగన్ కాన్వాయ్ ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ఎస్పీ ప్రత్యేకంగా బందోబస్తు వ్యవహారాలు పర్యవేక్షిస్తున్నారు.

సీఎం జగన్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి
టంగుటూరు: నేడు టంగుటూరులో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూనో బేకరీ సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాట్లను, టంగుటూరు సెంటర్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభ ప్రాంగణాన్ని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, ఇతర పోలీసు అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం ఎస్పీ ఆధ్వర్యంలో సీఎం కాన్వాయ్ ట్రిల్ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు పాల్గొన్నారు.


టంగుటూరులో సిద్ధమైన హెలిప్యాడ్


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి సురేష్, ఎస్పీ

పార్టీ కన్నతల్లి లాంటిది


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పక్కన మంత్రి ఆదిమూలపు సురేష్

- ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

టంగుటూరు: పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేయకూడదు, పార్టీ కన్నతల్లి లాంటిది... కన్నతల్లి పాలుతాగి, తల్లి రొమ్ము గుద్దటం లాంటిదని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ కేవలం మన పార్టీలో కుమ్ములాటల వలనే రెండుసార్లుగా కొండపి నియోజకవర్గానికి ఎమ్మెల్యే సీటు కోల్పోయాం, ఈసారి ఎవరైనా పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదన్నారు. పార్టీలో కష్టపడిన వారికి ఎన్నికల తర్వాత పదవులు, సముచిత స్థానం దక్కుతుందన్నారు. కొండపిలో జరిగిన ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమం విజయవంతమైందని, నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ బలంగా ఉంది ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ జెండా ఎగుర వేయాలన్నారు.

సీఎం జగన్ బహిరంగ సభ విజయవంతం చేయాలి:
నేడు ఉదయం 10 గంటలకు టంగుటూరులో జరగబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్ కోరారు. సీఎం జగనన్న బహిరంగ సభలో రానున్న ఐదేళ్లలో ప్రజలకు ఏం చేస్తారో వివరిస్తారన్నారు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలొచ్చి సీఎం బహిరంగ సభ వియవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, బొట్ల రామారావు, ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

పాస్టర్లకు అండగా ఉంటా


పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

- పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: పాస్టర్లకు ఎల్లప్పుడూ అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక అమరాగార్డెన్స్‌లో సోమవారం మండలంలోని పాస్టర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ పాస్టర్లకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గౌరవ వేతనం ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు ఎందుకు అని చంద్రబాబు ప్రశ్నించి.. ఇప్పుడు ఎలక్షన్ కోసం పథకాలంటూ జనాన్ని మోసం చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పాస్టర్లకు గౌరవ వేతనం ఎందుకు అని కూడా చంద్రబాబు విమర్శించిన విషయాన్ని బాలినేని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ 95 శాతం అమలు చేశారని తెలిపారు. 2014లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చాడో చెప్పాలని నిలదీశారు. 2019లో సీఎం జగన్ మేనిఫెస్టోలో పూర్తి చేసినవి చూస్తే ఆ తేడా తెలుస్తుందన్నారు. పేదలు బాగుపడాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే వలంటీర్లు, సచివాలయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయన్నారు. అందుకోసం పాస్టర్లంతా సహకరించాలని కోరారు. అనంతరం బాలినేని అత్యధిక మెజార్టీతో గెలవాలని పాస్టర్లు ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవ రావు, పీడీసీసీబీ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆర్.రవీంద్రారెడ్డి మాజీ సర్పంచి దాచూరి గోపాల్‌రెడ్డి, దైవజనులు కె.సురేష్‌బాబు, సైలేష్‌పాల్, ప్రభుదాస్, విజయేంద్రబాబు, సునీల్, రాజేంద్ర, స్వామియేలు, రాజేష్, సత్యానందం, పి.ప్రభుకుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పొత్తు పార్టీలు ఓ వైపు.. జనమంతా మరోవైపు


గార్లపాడు పునరావాస కాలనీలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

- మంత్రి, సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున

మద్దిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఓడించేందుకు పొత్తులు పెట్టుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ, వాటికి వంతపాడుతున్న ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5 కట్టగట్టుకుని ఒక వైపు ఉండగా.. జనమే జగన్‌ను గెలిపించుకోవడానికి మరోవైపు ఉన్నారని సంతనూతలపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గార్లపాడు పునరావాస కాలనీ, మద్దిపాడులో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగు మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేస్తారనే పేరుందని, ఈ ఐదేళ్లలో చేయగలిగిందే చెప్పారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. అందుకే నావల్ల మీ ఇంట్లో మేలు జరిగిందంటేనే ఓటు వేయండని ఆయన అడుగుతున్నారన్నారు. ఈవిధంగా అడిగే ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడైనా చూశారా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు మేలు చేసేలా ఆయన ప్రతి ఆలోచన ఉంటుందన్నారు. ''నిన్ను చంపితే ఏమవుతుందంటూ'' బహిరంగ సభలో జగనన్న గురించి మాట్లాడుతూ కూడా జనాల్ని రెచ్చగొడుతున్నాడని విమర్శించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, సీనియర్ నాయకులు మజీద్, ఎం.సంజీవరావు, జీ రవి, మద్దా లక్ష్మీనారాయణ, పిట్టల ఆంజనేయులు, సంజీవరావు, మేకల కృష్టారెడ్డి, పిచ్చిరాజు, ఎస్.సుబ్బారెడ్డి, పల్లకి సత్యన్నారాయణరెడ్డి, ప్రసన్నాంజనేయరెడ్డి, జయమ్మ మస్తానమ్మ, సర్పంచ్‌లు డీ గంగిరెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పైనం ప్రభాకర్, చిరంజీవి పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు


రైస్ కాలేజీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్ సునీల్

ఒంగోలు అర్బన్: పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు కోసం రైజ్ కాలేజీలో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లాకు వచ్చిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కే మెహతా, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌లు పర్యవేక్షించారు. అధికారులు పలు సూచనలు చేశారు. నియోజకవర్గాల నుంచి వచ్చిన ఈవీఎంలను సురక్షితంగా భద్రపరిచేలా తీసుకుంటున్న చర్యలను ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. ఈవీఎంలు భద్రపరిచే గదులు, కౌంటింగ్ గదుల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీనిలో డీఆర్‌ఓ శ్రీలత, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రలోభాల నగదుపై ప్రత్యేక దృష్టి

- ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలి
- స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్‌మోహన్ మిశ్రా



ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా

ఒంగోలు అర్బన్: ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే నగదును కట్టడి చేయాలని దానిపై మరింత ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్‌మోహన్ మిశ్రా సూచించారు. తనిఖీలు చేసేటప్పుడు సామాన్యులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. సోమవారం జిల్లాకు వచ్చిన మిశ్రా ప్రకాశం భవనంలో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే జిల్లాకు వచ్చిన ఎన్నికల అబ్జర్వర్‌లు అరవింద్‌కుమార్ చౌరాసియా, మయూర్ కే మెహతా, ఖజాన్ సింగ్, పోలీసు అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్‌లతో కలిసి జిల్లాలో పరిస్థితులపై ఆరా తీశారు. దీనిలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్ సునీల్‌లు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని ఇప్పటికే గుర్తించి శిక్షణ కూడా ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓపీవోలకు కూడా శిక్షణ ఇచ్చామన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. వివిధ అంశాలకు సంబంధించి 16 మంది నోడల్ అధికారులను జిల్లా స్థాయిలో అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో నియమించి ఎన్నికల ప్రక్రియ, ఏర్పట్లు, వివిధ అంశాలపై నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. ఓటర్లందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా అన్నీ చర్యలు తీసుకున్నామన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు ఓటుహక్కు వినియోగించుకునేలా చైతన్య పరుస్తున్నామని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన భద్రతా చర్యలన్నీ తీసుకున్నామన్నారు. పోలీసు సిబ్బందితో పాటు మాజీ సైనికులు, ఎన్‌సీసీ సేవలను వినియోగిస్తున్నామన్నారు. అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని చెప్పారు. ప్రలోభాలకు గురిచేసే డబ్బు, వస్తువులు రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. స్పందించిన మిశ్రా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. జిల్లాలో ఎన్నికలు పూర్తి ప్రశాంత వాతావరణం జరగాలన్నారు. పశ్చిమ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్న తీరును అభినందించారు. అభ్యర్థుల ఖర్చుపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డీఆర్‌ఓ శ్రీలత, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రిజర్వాయర్‌లో పడి యువకుడు మృతి


మృతిచెందిన సాంబశివరావు

మద్దిపాడు: మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో పడి యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఒంగోలు కొణిజేడు బస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్న గోరిపర్తి సాంబశివరావు (35) ఆటో నడుపుతూ జీవిస్తుంటాడు. ఆదివారం సాయంత్రం స్నేహితునితో కలిసి గుండ్లకమ్మ రిజర్వాయర్ వద్దకు వచ్చి గణేశ విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశానికి చేరుకుని మద్యం సేవించాడు. అనంతరం ఈత కొట్టడానికి రిజర్వాయర్ ముందుభాగంలో దిగి లోతు ఎక్కువగా ఉండటంతో మునిగిపోయాడు. అతని స్నేహితుని ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు రిజర్వాయర్ ప్రాంతానికి చేరుకుని గాలించారు. సోమవారం ఉదయం గజ ఈతగాళ్లను తెప్పించి గాలించగా 11.30 గంటల సమయంలో అతని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యాన్‌కి ఓటేస్తేనే మళ్లీ పథకాలు

- ఐదేళ్ల పాటు పార్టీలకు అతీతంగా పనిచేశాం
- సొంత నగదు రూ.40 లక్షలతో బకింగ్ హామ్ బ్రిడ్జి పూర్తి చేశాం
- బస్టాండ్ సెంటర్‌లో రూ.2.75 కోట్లతో నాలుగు లైన్ల సిమెంట్ రోడ్డు వేశాం
- సంక్షేమ పథకాల లబ్ధిదారుల అకౌంట్లలో రూ.50 కోట్లు జమ చేశాం
- కొత్తపట్నం రోడ్ షోలో ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- వేలాదిగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు

కొత్తపట్నం: మళ్లీ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపట్నంలో సోమవారం రోడ్ షో నిర్వహించారు. వేలాదిగా అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొని గజమాలలు, శాలువాలతో సన్మానించారు. అడుగడుగునా గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులిచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలు సైతం రోడ్ షోలో పాల్గొని బాలినేని పట్ల వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ మండలంలో ఎవరికి ఏ పని కావాలన్నా ఏ పార్టీ అని చూడకుండా సహాయం చేశానని తెలిపారు. తాను ఏ పనికీ అడ్డుపడే వ్యక్తిని కాదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో చెప్పిన పథకాలను 95 శాతం అమలు చేశారని వివరించారు. 2014లో చంద్రబాబు 600 హామీలిచ్చి 12 మాత్రమే అరకొరగా అమలు చేసి ప్రజలను మోసం చేశాడని గుర్తు చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఇవ్వకూడదని ఐదేళ్లుగా సీఎం జగన్‌ను విమర్శించి.. ఇప్పుడు ఎలక్షన్ వచ్చేసరికి జగన్‌మోహన్‌రెడ్డి కంటే తనాఉ ఎక్కువ పథకాలు ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడన్నారు. అంటే.. జనాన్ని ఏ రకంగానైనా మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నాడని బాలినేని తెలిపారు.

కొత్తపట్నంలోని రెండు సచివాలయాల పరిధిలో పేదలకు రూ.50 కోట్లకుపైగా నిధులను సంక్షేమ పథకాల రూపంలో బ్యాంక్ ఖాతాల్లో జమచేసినట్లు బాలినేని తెలిపారు. అంతకుముందు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎప్పుడైనా ఈ స్థాయిలో పథకాలు అందించాడా..? అని బాలినేని ప్రశ్నించారు. కానీ, గడిచిన ఐదేళ్లలో పథకాలతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు కూడా పూర్తి చేశామన్నారు. కొత్తపట్నంలో సర్వే నంబర్ 1204లో 150 ఎకరాల ఉప్పు కొఠారు భూములను 100 మందికి పంపిణీ చేసి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని గుర్తుచేశారు. రూ.1.25 కోట్లతో 25 సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు. ఒంగోలు – కొత్తపట్నం మధ్యలో బకింగ్‌హామ్ బ్రిడ్జిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తే.. దానికి తన సొంత నగదు రూ.40 లక్షలు కేటాయించి పూర్తి చేసి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశానని చెప్పారు. రెండు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, నాడు–నేడు ద్వారా స్కూల్ బిల్డింగ్‌లు, జలజీవన్ మిషన్ ద్వారా ఎస్టీ కాలనీలకు ఇంటింటికి కుళాయిలు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని బాలినేని వివరించారు. రూ.2.23 కోట్లతో భూమి కొనుగోలు చేసి 353 మందికి జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఒక్కరికన్నా ఇచ్చారా, పిల్లలకు ఇంగ్లిష్ మీడియం పెట్టారా..? అని ఆలోచించాలని ప్రజలకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్లీ కావాలంటే వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించడం ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ముందుగా గంగమ్మ ఆలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి శ్రీనాంచారమ్మతల్లి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పూజల అనంతరం శ్రీనాంచారమ్మ కాంప్లెక్స్ దగ్గర క్రేన్ సహాయంతో గజమాలతో బాలినేనిని ఘనంగా సత్కరించారు. అక్కడి నుంచి బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ బజారు, ఎస్సీ, ఎస్టీ కాలనీ మీదుగా రోడ్ షో సాగింది. ఎస్సీకాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి శివాలయం వీధి, మార్కెట్ సెంటర్, రెడ్డిపాలెంలో రోడ్ షో జరిగింది. అనంతరం చాకిరేవుమిట్ట కాలనీ, డీడీ, డీటీ కాలనీ, గమళ్లపాలెంలో అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు, వజ్జిరెడ్డిపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులతో రోడ్ షో ముగిసింది. కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పీడీసీసీబీ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు నాటారు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతా ఉమమహేశ్వరి, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, వజ్జిరెడ్డిపాలెం సర్పంచ్ బద్దేల జాలిరెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ద్వారం నాగరాజు, గౌరవరపు శివాజీ, తంబి నరసింహారావు, తంబి సురేష్, తంబి వెంకటేశ్వర్లు, మరపాల సుధాకర్ రెడ్డి, రామలింగం సుధాకర్‌రెడ్డి, దోనె రామ్మోహన్ రెడ్డి, కోకు రాఘవ, కోడూరి రామలింగారెడ్డి, తిరుపతి, రాగాల బ్రహ్మయ్య, కావలి బ్రహ్మయ్య, తాతా నాంచార్లు, తాతా శ్రీనివాసరావు, పిట్టు వెంకటేశ్వర రెడ్డి, దోనంపూడి రవి తదితరులు పాల్గొన్నారు.


కొత్తపట్నం రోడ్ షోలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు


కొత్తపట్నంలోని నాంచారమ్మ గుడి వద్ద బాలినేనిని గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు


గుమ్మడికాయలతో బాలినేనికి దిష్టి తీస్తున్న మహిళలు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

టంగుటూరు: రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన వల్లూరు సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాల ఎదురుగా సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొండపి గ్రామానికి చెందిన టి.వెంకటేష్ (20) అనే విద్యార్థి పేస్ కాలేజీలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. టంగుటూరు వైపు నుంచి వెళ్లి పేస్ కాలేజీ ఎదురుగా దిగి సర్వీసు రోడ్డు దాటుతుండగా పాకల నుంచి వస్తున్న ప్రైవేటు కళాశాల బస్సు ఢీకొట్టింది. పక్కనే ఉన్న డివైడర్ మీద పడి తలకి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైవే మొబైల్ వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేష్ మృతి చెందాడు. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు కళాశాలలో ధర్నా చేశారు.


సంఘటన స్థలంలో గాయాలతో వెంకటేష్

ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్ సీపీ వైపే...

- దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వెంగళరావు

ఒంగోలు: ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు స్పష్టం చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని దుర్మార్గంగా విడగొట్టి పేదల బతుకుల్లో, యువత జీవితాల్లో చిచ్చుపెట్టిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు, ప్యాకేజీల కోసం ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టిన చంద్రబాబు, వాళ్లెవరినీ ప్రశ్నించలేని జనసేనాని బూటకపు మాటలను ప్రజలు ఎప్పుడో గమనించారని తెలిపారు. 2014–19 మధ్య చంద్రబాబు అండ్ కో సబ్ ప్లాన్ నిధులను సైతం జన్మభూమి కమిటీల పేరుతో బినామీ పేర్లతో వారిష్టం వచ్చిన వారికి ఇచ్చుకుని దండుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తన పాలనపై అప్పట్లో సర్వే చేయించుకుంటే పేదలు పస్తులుంటున్నారని, 30 నుంచి 50 సంవత్సరాల వారు ఎక్కువగా అనారోగ్యంతో చనిపోతున్నారని వెల్లడైనా చీమకుట్టినట్లు కూడా భావించలేదన్నారు. ప్రధాని మోదీ ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను రుద్దాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లు రద్దుచేస్తామని ప్రకటిస్తుంటే వారికి జతగా రాష్ట్రంలో టీడీపీ, జనసేనలు బాకా ఊదుతున్నాయన్నారు. దళితులు, మైనార్టీల పట్ల కపట ప్రేమ చూపుతున్న కూటమికి గుణపాఠం చెప్పేలా, దళితులంతా ఆత్మాభిమానం చాటుకునేలా వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధం కావాలని వెంగళరావు పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే దళితులకు ప్రాధాన్యత : మేయర్ గంగాడ సుజాత

నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతి సందర్భంగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మిస్తానన్న చంద్రబాబు.. కనీసం ఫౌండేషన్ స్టోన్‌కు సైతం ముందుకు రాలేదన్నారు. కానీ, నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే విగ్రహాన్ని విజయవాడ నగరం నడిబొడ్డున నిర్మించి తమ పార్టీ దళితులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దళితులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా, ఎస్సీలు అపరిశుభ్రంగా ఉంటారు, మీకెందుకు రాజ్యాధికారం అంటూ చంద్రబాబు, ఆయన మంత్రులు అప్పట్లో ఎగతాళి చేసిన విషయాన్ని మరువరాదన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టాలని చంద్రబాబు యత్నిస్తే.. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం మాల, మాదిగ, రెల్లి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి అందరి పట్ల సమభావాన్ని కనబరిచారన్నారు. వైఎస్సార్ సీపీకి మాల, మాదిగలు రెండు కళ్లని అన్నారు. పెత్తందారులు, పేదల మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల యుద్ధంలో పేదలు సత్తాచాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, నగర అధ్యక్షురాలు చింతగుంట్ల సువర్ణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్రా బంగారం, విద్యార్థి నాయకుడు నాగరాజు, వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి బేతపూడి భాస్కరరావు, సల్మా, తదితరులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత, పక్కన చప్పిడి వెంగళరావు, నాయకులు

నిధి ఆప్‌కే నిఖత్ కార్యక్రమంపై అవగాహన


మాట్లాడుతున్న పీఎఫ్ కమిషనర్ సతీష్‌కుమార్

ఒంగోలు: స్థానిక శ్రీహర్షిణీ డిగ్రీ కాలేజీలో సోమవారం నిధి ఆప్‌కే నిఖత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ నిధి ఆప్‌కే నిఖత్ ప్రయోజనాలను వివరించారు. జిల్లా నోడల్ అధికారి ఎం.సమ్మయ్య మాట్లాడుతూ పీఎఫ్ పెన్షన్ చెల్లింపు విధానం గురించి అవగాహన కల్పించారు. ఈఎస్ఐ మేనేజర్ అనూష మాట్లాడుతూ ఈఎస్ఐని ఎలా వినియోగించుకోవాలనే దానిపై సలహాలు, సూచనలు చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్‌కు పీఎఫ్ ఎలా ఉపయోగపడుతుందనే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఎఫ్ చెల్లిస్తున్న పలు సంస్థల యాజమాన్యాలు, పీఎఫ్ అకౌంట్ కలిగిన వారు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో పార్టీలకతీతంగా సంక్షేమ కాంతులు విరజిల్లాయని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని గుడిపాడు, తాళ్లూరు, బొమ్మిరెడ్డిపల్లి, పునుగోడు పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందచేసినట్లు చెప్పారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేసినట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. జగన్న పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తొలుత పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో దద్దాల నారాయణకు మహిళలు హారతులిచ్చి, పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సర్పంచ్‌లు దామిరెడ్డి నాగేంద్రరెడ్డి, మూలే మాలకొండారెడ్డి, మంగ తాయారు, లోకిరెడ్డి అంకిరెడ్డి, పునుగోడు తిమ్మయ్య, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, లక్కి రెడ్డి హనుమారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, గుదే రామసుబ్బయ్య, గవని బోయిన సుబ్బారావు, ఎంపీటీసీలు మూలే ఏడుకొండలురెడ్డి, పూజల సొదామిని, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే రహీం, మాజీ సర్పంచ్ దామిరెడ్డి సుబ్బారెడ్డి, బాలు కోటిరెడ్డి, పాలూరి బుజ్జి, శిగా కృష్ణారావు, సంగన బ్రహ్మారెడ్డి, మూలే రాజమోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, గోవిందారెడ్డి, చంటి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, పాలక సిద్ధారెడ్డి, గుజ్జల ప్రసాద్, మస్తాన్‌వలి, గయాజ్, ఇర్రి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

మండలంలోని ఎనిమిరెడ్డిపల్లికి చెందిన టీడీపీ పంచాయతీ నాయకుడు బాలు ప్రసాద్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరగా దద్దాల నారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


గ్రామాల్లో ప్రచారం చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన నేతలు

బ్యాంకు ఖాతాలకు నేరుగా పింఛన్లు

- బ్యాంకు అకౌంట్లు లేని వారికి ఇంటి వద్దకే..

ఒంగోలు సబర్బన్: సామాజిక భద్రతా పింఛన్లను మే ఒకటో తేదీన నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమవుతాయని ఒంగోలు నగర కమిషనర్ ఎం.జశ్వంతరావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు పింఛన్ల నగదు ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. నగదు బదిలీ కానీ మిగిలిన లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే నగదు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు, అస్వస్థతతో ఉన్నవారు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛన్లు తీసుకుంటున్న యుద్ధవీరుల కుటుంబంలోని వృద్ధ వితంతువులకు ఇంటి వద్దే సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. పింఛన్‌దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏమైనా ఫిర్యాదు ఉంటే కమాండ్ కంట్రోల్ రూం 18004252 858 నంబర్‌ను సంప్రదించాలని కమిషనర్ పేర్కొన్నారు.

టీడీపీ మద్దతుదారులపై చర్యలేవి..?

దర్శి: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అధికారులు, సిబ్బంది ఏ పార్టీతో సంబంధాలు ఉండకూడదు. పార్టీ ప్రచారాల్లో పాల్గొనకూడదు. ఒకవేళ ఎవరైనా ప్రచారాల్లో పాల్గొంటే ఆర్‌ఓకు ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లో చర్యలు తీసుకోవాలి. కానీ దర్శిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. కొంత మంది ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, రేషన్ డీలర్లు, వలంటీర్లు టీడీపీ ప్రచారంలో పాల్గొన్నారు. వీటిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఎటువంటి తీసుకోవడం లేదు. దీనిపై ఆర్వోను వివరణ కోరగా..సంబంధిత శాఖాధికారులకు చర్యలు తీసుకోవాల్సిన సిఫార్సు చేస్తానని, వారు పట్టించుకోలేదని చెబుతున్నారు. 24 గంటల్లో వివరణ ఇవ్వకపోతే ఆ అధికారిపై చర్యలు తీసుకోవాల్సిన ఆర్వో మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని రేషన్‌షాపు డీలర్లు చిమ్మా శ్రీను, మేడిశెట్టి నాగమణిలపై ఆర్వోకు ఫిర్యాదులు అందాయి. నాగమణి టీడీపీ అభ్యర్థి లక్ష్మితో కలిసి నిత్యం ప్రచారంలో పాల్గొంటుందని, చిమ్మా శ్రీను ఓ యూట్యూబ్ చానల్‌లో రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షునిగా టీడీపీకి అనుకూలంగా ప్రకటన ఇచ్చారని ఫిర్యాదులు అందాయి. అదే విధంగా దర్శిలో బస్టాండ్ ఎదురు వైన్‌షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న షేక్ అమీర్‌బాషా ఈ నెల 22న టీడీపీ అభ్యర్థి నామినేషన్‌లో పార్టీ టీ షర్ట్ ధరించి, జనసేన కండువా కప్పుకొని పాల్గొని డ్యాన్స్ చేశాడు. జముకుల దిన్నెకు చెందిన కల్లూరి అనీల్ అనే వలంటీర్ కూడా టీడీపీ నామినేషన్‌కు హాజరై పార్టీ నాయకులతో కలసి తిరిగారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ ఇలాంటి పనులు చేస్తున్న వారిపై ఫిర్యాదు అందినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

జగనన్న పాలనలో సర్వతోముఖాభివృద్ధి

- ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె
- మార్కాపురంలో ఐటీ ఉద్యోగుల భారీ ర్యాలీ

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెంది హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చైన్నై, విజయవాడ, విశాఖపట్నంలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు మార్కాపురంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఐటీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పోసంరెడ్డి సునీల్ అధ్యక్షతన కోర్టు సెంటర్ నుంచి కంభం సెంటర్, పాత బస్టాండ్ మీదుగా గడియార స్తంభం సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ముఖ్య అతిథులుగా జంకె వెంకటరెడ్డితో పాటు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ అలీబేగ్, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డి హాజరై మాట్లాడారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు వెలిగొండను నిర్లక్ష్యం చేశాడని, జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కాగానే వెలిగొండను పూర్తి చేసి ప్రారంభించారన్నారు. అయితే చంద్రబాబు తానే వెలిగొండను పూర్తిచేసి ప్రారంభిస్తానని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు వస్తే మళ్లీ కరువు రావడం ఖాయమని జంకె వెంకటరెడ్డి అన్నారు. విశాఖ, విజయవాడలలో ఐటీ రంగం దినదినాభివృద్ధి చెందుతుందని, ఐదేళ్లలో అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టడంతో పాటు యువతకు లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత కూడా జగనన్నదే అన్నారు. దేశానికే మోడల్‌గా గ్రామ సచివాలయ, వార్డు వ్యవస్థ, ఆర్‌బీకేల ఏర్పాటు, నాడు నేడు ద్వారా విద్య, వైద్య రంగానికి ప్రాధాన్యత కల్పించిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబును, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పోశంరెడ్డి సునీల్, కో ఆర్డినేటర్ రోశిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హరిష్‌రెడ్డి, సాయికృష్ణ మాట్లాడుతూ రైతు బిడ్డలే ఐటీ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, రైతుల కష్టాలు తెలిసిన సీఎం జగన్‌ను మళ్లీ ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ పీఏలీపీ యాదవ్, ఐటీ ఉద్యోగుల సంఘం నాయకులు బాలకృష్ణరెడ్డి, వెంగళ్‌రెడ్డి, ధర్మారెడ్డి, కృపాసాగర్, నిరంజన్, ఫణీంద్ర, పట్టణ వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, గౌస్‌మోహిద్దీన్, పంబి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కోర్టు సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.


ర్యాలీలో పాల్గొన్న జంకె, సునీల్, వెన్నా, షంషేర్ తదితరులు

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



కొత్తపట్నంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



వైఎస్సార్ సీపీలో చేరుతున్న పులికొండ నాయకులను ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున





ఒంగోలు 16వ డివిజన్ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ, జనసేన నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, బాలినేని శ్రీకావ్య



టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న యువతను ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న యువకులు



కరవదిలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న వాకా కృష్ణారెడ్డి

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలినేని, మంత్రి మేరుగు ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): చీమకుర్తి మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. పులికొండ గ్రామంలో టీడీపీకి చెందిన 2 కుటుంబాలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వెంకట్రావు ఆధ్వర్యంలో పులికొండ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీను, షేక్ మీరా కుటుంబాలు వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో ఒంగోలులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి మంత్రి నాగార్జున ఆహ్వానించారు. అనంతరం మంత్రి మేరుగు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికీ వివరించి ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు దాసరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక...

కొత్తపట్నం: టీడీపీ, బీజేపీ పార్టీలను వీడి 50 కుటుంబాలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రోడ్ షో సమయంలో అమరా గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి బాలినేని ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కట్టా కోమలి, లింగంగుంట యశ్వంత్, ఎం.సుభాస్, లంకతోటి సంతోష్, ప్రమీళ, ఎం.చందు, అంజమ్మ, జ్యోతి లక్ష్మి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ఒంగోలు 16వ డివిజన్‌లో టీడీపీకి షాక్

ఒంగోలు: స్థానిక 16వ డివిజన్‌లో టీడీపీ కూటమికి బలమైన షాక్ తగిలింది. తోటకూర సురేష్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనకు చెందిన దాదాపు 100 మంది సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కోడలు బాలినేని శ్రీకావ్య పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 125వ బూత్ కన్వీనర్ దారా కోటేశ్వరరావు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు తోట శిరీష, ఉంగరాల వెంకటేశ్వర్లు నాయుడు, జనసేన నాయకుడు తోట నరసయ్య నాయుడు ఉండగా, వారి ఆధ్వర్యంలో భారీగా పార్టీలో చేరారు. కార్యక్రమంలో తోటకూర రాజేష్‌నాయుడు, కర్రి వాసు నాయుడు, వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువతను పార్టీలోకి ఆహ్వానించిన బాలినేని ప్రణీత్‌రెడ్డి...

వైఎస్సార్ సీపీలో భారీగా యువత చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆ పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆహ్వానించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో చకర జాముల గణేష్, అద్దంకి సాయి, తలమంచి వంశీ, చేజర్ల లోకేష్, అద్దంకి పవన్, సాదు అరవింద్, జూపల్లి పవన్, డోలా కిషోర్, కరాటి రామకృష్ణ, గుర్రపుశాల వెంకటేష్, యల్లటూరి బాలాజీ తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన యువకులు...

ఒంగోలు అర్బన్: వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఒంగోలు నగర అధ్యక్షుడు కాకుమాను సునీల్‌రాజ్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లోని యువత టీడీపీ, జనసేన పార్టీలను వీడి సోమవారం వైఎస్సార్ సీపీ చేరారు. స్థానిక హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న అతిథి గృహంలో వైఎస్సార్ సీపీ యువనాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా, పార్టీ కండువాలు వేసి ప్రణీత్‌రెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాయి, వంశీ, వెంకటేష్, వెంకట్రావు, కోటయ్య, నివాస్, కార్తీక్, నాగేంద్ర, జాన్లీ, భరత్, లాఫీ, ఛాణక్య, బెడాడే, సందీప్, బాలు, అభినమి తదితరులు ఉన్నారు. నాయకులు ఇస్మాయిల్, అవినాష్, దైవ తదితరులు పాల్గొన్నారు.

కరవది గ్రామంలో వైఎస్సార్ సీపీలోకి 40 కుటుంబాలు...

ఒంగోలు రూరల్: మండలంలోని కరవది గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు వాకా కృష్ణారెడ్డి సమక్షంలో గ్రామంలోని యాదవ కాలనీకి చెందిన 40 కుటుంబాలు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి వాకా కృష్ణారెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులలో బట్టాల కోటేశ్వరరావు, వై.రాజు, కె.శ్రీను, కె.అంజయ్య, వి.యశ్వంత్, వి.రామయ్య, వెంకట్రావు, పెయ్యల రోషయ్య, కె.వెంకయ్య, ఏ మధు, అంచల రామచంద్రయ్య, కె.వెంకటరావు, వై.రామయ్య, సీహెచ్ లోకేష్, చెన్నుబోయిన గంగయ్య, కె.పోలురాజు, బి.శ్రీను, కె.కుమార్, వై.వెంకటరావు, వై.హనుమయ్య, పి.కృష్ణ, పి.వెంకటేశ్వర్లు, దొడ్డాక శేషారావు, కె.వెంకయ్య, చెన్నుబోయిన వెంకటేశ్వర్లు, పి.బ్రహ్మయ్య, కె.రాజబాబు, కె.సుమంత్, ముసలయ్య, పి.ఆదినారాయణ, పి.నాగేశ్వరరావు, బి.సుబ్రహ్మణ్యం, పి.హనుమంతరావు, పి.ముసలయ్య, పి.శివ, కె.శ్రీనివాసరావు, కె.సురేష్, బి.సుబ్బయ్య ఉన్నారు.

ఒంగోలు అసెంబ్లీ బరిలో 26 మంది

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పర్వం పూర్తయింది. సోమవారం సాయంత్రం 3 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి అసెంబ్లీ బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేశారు. పోటీలో నిలబడే అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల బరిలో మొత్తం 26 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వారిలో నలుగురు అభ్యర్థులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి కాగా, మరో ఐదుగురు గుర్తింపు లేని రిజిస్టర్ పార్టీల వారు. మిగిలిన 17 మంది స్వతంత్ర అభ్యర్థులు. వారిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులుగా వైఎస్సార్ సీపీ నుంచి పోటీచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డికి సీలింగ్ ఫ్యాన్ గుర్తు కేటాయించారు. ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి తురకపల్లి నాగలక్ష్మి, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి తాటిపర్తి వెంకటస్వామి, టీడీపీ నుంచి దామచర్ల జనార్దనరావు, గుర్తింపు లేని రిజిస్టర్ పార్టీలకు సంబంధించి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున కోలా సతీష్‌కుమార్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కరిస్ట్) నుంచి బిల్లా బ్రహ్మానాయుడు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి మిట్నసాల చైతన్యప్రసాద్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఏ యోగానంద్, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి వల్లంరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా అక్కరాజు నిర్మల్, పి.అనిత, ఆలా నారాయణరావు, అసోది శంకర్‌రెడ్డి, సుంకర కళ్యాణి, తేళ్ల కిరణ్‌కుమార్, దాసరి సుందరం, పటాపంజుల శ్రీను, తిరుపతిస్వామి మక్కెన, మన్నం సుధీర్‌కుమార్, ఎస్‌కే ముంతాజ్, చప్పిడి రవిబాబు, వజ్రాల మహేశ్వరరెడ్డి, వెంకటరావు కొల్లా, మండపల్లి వెంకటేశ్వర్లు, పటపాటి శ్రీనివాసరావు, ఎస్‌కే హుస్సేన్‌బీ ఒంగోలు అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్నారు.

అభ్యర్థులకు గుర్తింపు కార్డులు జారీ

- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు 256 పోలింగ్ బూత్‌ల ఓటర్ల జాబితా అందజేత
- హోం ఓటింగ్‌కు 182 మంది దరఖాస్తు
- మే 1న వీవీప్యాట్‌ల ర్యాండమైజేషన్‌కు హాజరు కావాలని కోరిన ఆర్‌ఓ గోపాలకృష్ణ

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 14 మంది అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ సోమవారం గుర్తింపు కార్డులు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో పూర్తి కావడంతో పోటీలో ఉన్న 14 మంది అభ్యర్థుల వివరాలు ప్రకటించారు. వారి పార్టీల తరపున ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారంలో ఖర్చుపెట్టిన వివరాలను వీడియో ప్రదర్శన ద్వారా వివరించారు. హోం ఓటింగ్‌కు నియోజకవర్గంలో మొత్తం 182 మంది దరఖాస్తు చేసుకున్నారని అభ్యర్థులకు వివరించారు. వారు ఓటు ఎలా వేయాలనే దానిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గంలోని 256 పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలు అందించారు. మే 1వ తేదీ సంతనూతలపాడు సమీపంలోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో నిర్వహించే వీవీప్యాట్ల ర్యాండమైజేషన్ కార్యక్రమానికి పోటీలో నిలిచిన 14 మంది అభ్యర్థులు లేక వారి తరపున అభ్యర్థి సూచించిన ఏజెంట్లు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని తెలిపారు. వారు పోస్టల్ బ్యాలెట్లను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్‌ఓ తెలిపారు.

విశ్వబ్రాహ్మణులకు ధన్యవాదాలు



సుతారం శ్రీనివాసులు

ఒంగోలు: స్థానిక వేమూరి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఒంగోలు నియోజకవర్గస్థాయి విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ఆ కార్యక్రమ నిర్వాహకుడు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పాల్గొన్న విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకరరావు, 27వ డివిజన్ కార్పొరేటర్ జడా వెంకటేష్, 2వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల గాంధి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకు ఖాతాలకు నేరుగా పింఛన్లు

- బ్యాంకు అకౌంట్లు లేని వారికి ఇంటి వద్దకే..

ఒంగోలు సబర్బన్: సామాజిక భద్రతా పింఛన్లను మే ఒకటో తేదీన నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమవుతాయని ఒంగోలు నగర కమిషనర్ ఎం.జశ్వంతరావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు పింఛన్ల నగదు ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. నగదు బదిలీ కానీ మిగిలిన లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే నగదు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు, అస్వస్థతతో ఉన్నవారు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛన్లు తీసుకుంటున్న యుద్ధవీరుల కుటుంబంలోని వృద్ధ వితంతువులకు ఇంటి వద్దే సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. పింఛన్‌దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏమైనా ఫిర్యాదు ఉంటే కమాండ్ కంట్రోల్ రూం 18004252 858 నంబర్‌ను సంప్రదించాలని కమిషనర్ పేర్కొన్నారు.

సంతనూతలపాడు బరిలో 14 మంది

- అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

చీమకుర్తి: నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగియగా, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 14 మంది పోటీలో నిలిచారు. రిటర్నింగ్ అధికారి సోమవారం విడుదల చేసిన వివరాల ప్రకారం... నియోజకవర్గంలో మొత్తం 17 మంది అభ్యర్థులు పలు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను ఆర్‌ఓ తిరస్కరించారు. మిగిలిన 14 మంది అభ్యర్థులలో నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా ఎవరూ ఉపసంహరించుకోకపోవడంతో మొత్తం 14 మంది పోటీలో నిలిచినట్లయింది. పోటీలో నిలిచిన 14 మంది అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గుర్తులను కేటాయించారు. ఈవీఎంలలో 14 మంది అభ్యర్థులతో పాటు నోటాతో కలిపి 15 పేర్లు ఉంటాయి.

గుర్తుల కేటాయింపు ఈ విధంగా...

పోటీలో ఉన్న 14 మంది అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజించారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలను ఒక కేటగిరీగా, రిజిష్టర్ అన్ రికగ్నైజ్‌డ్ పార్టీలను రెండో కేటగిరీగా, స్వతంత్ర అభ్యర్థులను మూడో కేటగిరీగా విభజించారు. ఆయా కేటగిరీల వారీగా అభ్యర్థుల ఇంటి పేర్లను తెలుగులో అక్షర మాల క్రమంలో ఈవీఎం మిషన్‌లో వచ్చే విధంగా ఏర్పాటు చేశారు.

ఈవీఎం మిషన్‌లో అభ్యర్థుల పేర్లు, గుర్తుల వివరాలు ఈ విధంగా ఉంటాయి...

వ.సంఖ్య	అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1	కైలా వెంకట్రావు	బీఎస్‌పీ	ఏనుగు
2	నాగార్జున మేరుగు	వైఎస్సార్ సీపీ	సీలింగ్ ఫ్యాన్
3	పాలపర్తి విజేష్ రాజ్	కాంగ్రెస్ (ఐ)	హస్తం
4	విజయకుమర్ బీఎస్	టీడీపీ	సైకిల్
5	ఇస్తర్ల శంకరయ్య	లిబరేషన్ కాంగ్రెస్	బావి
6	కాటుకూరి డేవిడ్	జైబీమ్‌రావు భారత్	కోటు
7	చావాబత్తిన రాంబాబు	రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా	ఉంగరం
8	తాళ్లూరి నాగరాజు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	టెలివిజన్
9	పంతగాని విజయబాబు	జాతీయ జనసేనపార్టీ	పెన్‌స్టాండ్
10	కత్తి రత్నకుమారి	స్వతంత్ర అభ్యర్థి	బెల్ట్
11	కోటి రవికుమార్	స్వతంత్ర అభ్యర్థి	త్రిభుజం
12	గట్టుపల్లి గోపాలరావు	స్వతంత్ర అభ్యర్థి	విజిల్
13	మందా శరత్‌బాబు	స్వతంత్ర అభ్యర్థి	బల్ల
14	వడ్డిముక్కల రవీంద్రబాబు	స్వతంత్ర అభ్యర్థి	బ్యాట్
15	నోటా	---	నోటా

పేదవాని భవిష్యత్తుకు జగన్ ప్రభుత్వంతో భరోసా



శామ్యూల్ అరుణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న గూడూరు వినోద్‌కుమార్ తదితరులు

ఒంగోలు: పేదవాని భవిష్యత్తుకు భరోసా జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యం అని ఏపీ క్రిస్టియన్ మైనార్టీ వ్యవహారాల ఎలక్షన్ కోఆర్డినేటర్ శామ్యూల్ అరుణ్‌కుమార్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక సంతపేటలోని ఒక అపార్టుమెంట్‌లో తనను కలిసిన వారితో కొద్దిసేపు మాట్లాడారు. రాష్ట్రంలో 87 శాతం మంది పేదవాళ్లకు సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలే ఆదుకుంటున్నాయన్నారు. పేదవాని భవిష్యత్తుకు భరోసాగా , అభివృద్ధి దిశగా, ఉపాధి మార్గంగా సంక్షేమానికి వారధిగా జగనన్న ప్రభుత్వం నిలిచిందన్నారు. వివక్షకు తావులేకుండా కులమతాలకు మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానంతో ప్రభుత్వాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నడుపుతున్నారని, మళ్లీ ఆయనను ఎన్నికల్లో గెలిపించుకుని సీఎంను చేసుకోవడం ద్వారానే బడుగు, బలహీనవర్గాలు సంతోషంగా ఉండడం సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయనను విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గూడూరి వినోద్‌కుమార్, సబ్‌డివిజన్ కమిటీ సభ్యులు గూడూరు మధు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పోతుల రమేష్‌బాబు దుశ్శాలువాతో సత్కరించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలినేని



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సెంట్రల్: స్థానిక 48వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకుడు ఉన్నం జనార్దన్ సోదరుడు జయశీలరావు కుమార్తె వివాహానికి సోమవారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. వధూవరులు రాచల్‌జాయ్, సుందర్‌కుమార్‌ను ఆశీర్వదించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెపాటి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు పి.వీరభద్రరావు (వీరు), నాగరాజు, సురేష్, గురవారెడ్డి, మాధవ, స్టీఫెన్, బాదులు తదితరులు పాల్గొన్నారు.